RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in




సంపుటి -13 సంచిక - 452 | 19 బుధవారం ఆగస్టు 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--

## మంత్రి పొంగులేటి తక్షణమే రాజీనామా చేయాలి

### : హరీశ్ రావు



సమస్యలను పరిష్కరించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త చిక్కులు సృష్టిస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరి పిచ్చోడి చేతిలో రాయిలా తయారైందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాత్రికి రాత్రే అనేక కాలనీలను 22ఏ నిషేధిత భూముల జాబితాలో చేర్చడం వల్ల సామాన్య ప్రజలు నరకం చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 22ఏ నిషేధిత భూముల జాబితాను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 22ఏ నిషేధిత భూముల వ్యవహారంలో జరిగిన పెద్ద తప్పిదానికి నైతిక బాధ్యత వహిస్తూ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంత్రిని పదవి నుంచి తొలగించకపోతే... ముఖ్యమంత్రి, మంత్రులు కలిసే ఈ భూదందా చేశారనే అనుమానాలు ప్రజల్లో మరింత బలపడతాయని వ్యాఖ్యానించారు. పెద్ద తప్పు చేసి ఇప్పుడు క్షమాపణలు చెబితే ప్రజల బాధలు తీరవని, అసలు ఈ భూములను నిషేధిత జాబితాలో చేర్చమని ఆదేశించింది ఎవరో సమాధానం చెప్పాలని నిలదీశారు. ప్రభుత్వం చేసిన తప్పులను అధికారుల మీదికి నెట్టి తప్పించుకోవాలని చూడటం సరికాదని, వారు ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబర్ కూడా పనిచేయడం లేదని విమర్శించారు. భూములను నిషేధిత జాబితాలో పెట్టింది ప్రభుత్వమే కాబట్టి, ప్రజల నుంచి మళ్లీ దరఖాస్తులు తీసుకోకుండా వెంటనే ఆ జాబితా నుంచి తొలగించాలని హరీశ్ రావు స్పష్టం చేశారు. 2008లోనే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం యూఎల్సీని రద్దు చేయడంతో ఆ స్థలాలు పట్టా భూములుగా మారాయని... అలాగే జీఓల ద్వారా మినహాయింపు పొందిన హెచ్ఎండీఏ, హుడా భూములను కూడా ఇప్పుడు 22ఏ లో చేర్చి రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల ప్రజలను వేధిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో కల్యాణలక్ష్మి పథకం 'సంతానలక్ష్మి'గా మారిపోయిందని, పెళ్లి సమయానికి అందాల్సిన సాయం పిల్లలు పుట్టిన తర్వాత గానీ రావడం లేదని ఎద్దేవా చేశారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, తప్పు చేసిన కాంగ్రెస్ నేతలను చట్టపరంగా బాధ్యులను చేస్తామని హెచ్చరిస్తూ, 22ఏ భూముల అంశంపై కేసీఆర్ నాయకత్వంలో అసెంబ్లీ వేదికగా పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు.

## ప్రతి ఆరు నెలలకు ఒక మేజర్ హాస్పిటల్

### : సీఎం రేవంత్ కీలక ప్రకటన



హైదరాబాద్‌లోని సనత్‌నగర్‌లో అత్యాధునిక వసతులతో నిర్మించిన డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్) ఆసుపత్రిని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ప్రతి ఆరు నెలలకోసారి ఒక ప్రధాన ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఈ సందర్భంగా సీఎం కీలక ప్రకటన చేశారు. ఉస్మానియా జనరల్ ఆసుపత్రి పునర్నిర్మాణంతో పాటు ఎల్బీ నగర్, అల్వాల్ టిమ్స్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణ పనులను వేగవంతం చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 2027 డిసెంబర్ నాటికి ఈ ఆసుపత్రులన్నింటినీ పూర్తి చేసి, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ వైద్యశాలల్లో అదనంగా 10 వేల పడకలను అందుబాటులోకి తీసుకువస్తామని వివరించారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ వైద్య రంగాన్ని అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం టిమ్స్ ఆసుపత్రులకు కేవలం శంకుస్థాపనలు చేసి చేతులు దులుపుకుందని, తమ ప్రభుత్వం వాటిని పూర్తి చేసి ఆచరణలో చూపిస్తోందని రేవంత్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన 32 నెలల పాలనలో ప్రజారోగ్యంపై రూ. 21,800 కోట్లు ఖర్చు చేసిందని, ఇందులో ఆరోగ్యశ్రీ కింద రూ. 2,700 కోట్లు, సీఎం సహాయ నిధి నుంచి రూ. 2,500 కోట్లు వెచ్చించామని తెలిపారు. వైద్యం, విద్యపై పెట్టే ఖర్చును తాము భవిష్యత్తు కోసం చేసే పెట్టుబడిగా భావిస్తామని ఆయన పేర్కొన్నారు. అదనపు పని గంటలు కేటాయించే సూపర్ స్పెషాలిటీ వైద్యులకు, సిబ్బందికి తగిన ప్రోత్సాహకాలు అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు. నర్సింగ్ విద్యార్థులకు విదేశీ భాషల్లో శిక్షణనిచ్చి, అంతర్జాతీయ స్థాయిలో వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనరసింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఇదే వేదికపై నుంచి 'టీజీ సేఫ్', 'ఆరోగ్య దీపిక' పాలిక్లినిక్‌లను సీఎం వర్చువల్‌గా ప్రారంభించారు. వెయ్యి రోబోటిక్ సర్జరీలు పూర్తి చేసిన నిమ్స్ వైద్య బృందాన్ని, ఆసుపత్రి నిర్మాణ సంస్థ మేఘా ఇంజనీరింగ్ ప్రతినిధులను ఈ సందర్భంగా సన్మానించారు.

## ఈసీ లక్షలాది ఓట్లను తొలగించింది

### : మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపణ




తెలంగాణలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా ఎన్నికల సంఘం (ఈసీ) విచక్షణారహితంగా లక్షలాది ఓట్లను తొలగించిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ముసాయిదా ఓటరు జాబితా విడుదలైన అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరంలోని బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహించలేదని, ఈ ఓట్ల తొలగింపు ప్రక్రియ వల్ల పేదలు, వలస కార్మికులే ఎక్కువగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2002 నాటి ఓటర్ల జాబితాను ప్రామాణికంగా తీసుకోవడం ఆచరణ సాధ్యం కాదని, పాత రికార్డులను సాకుగా చూపుతూ పౌరుల ఓటు హక్కును నిరాకరించడం సరైన పద్ధతి కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఎలాంటి పక్కా కారణాలు లేకుండా సుమారు 73 లక్షల ఓట్లను తొలగించారని, మరో 92 లక్షల ఓట్లను అనుమానిత జాబితాలో చేర్చారని మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. నియోజకవర్గాల పునర్విభజన, పోలింగ్ కేంద్రాల మార్పుల వల్ల తలెత్తిన సాంకేతిక సమస్యలు ఈ గందరగోళానికి కారణమయ్యాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సీబీఐ, ఈడీల తరహాలోనే ఎన్నికల సంఘాన్ని కూడా తన 'పాకెట్ సంస్థ'గా మార్చుకుందని ఆయన తీవ్రంగా విమర్శించారు.

## నేటి నుంచి లాసెట్ రెండో విడత కౌన్సెలింగ్



లాసెట్ రెండో విడత కౌన్సెలింగ్ బుధవారం నుంచి ప్రారంభంకానున్నది. ఈ నెల 19 నుంచి 22 వరకు రిజిస్ట్రేషన్, వెరిఫికేషన్, 23 నుంచి 25 వరకు వెబ్ ఆప్షన్ల నమోదు, 26న ఎడిటింగ్‌కు అవకాశం కల్పించినట్టు ప్రవేశాల కమిటీ కన్వీనర్ పాండురంగారెడ్డి తెలిపారు. ఈ నెల 29న సీట్లు కేటాయిస్తామని, ఈ నెల 31 నుంచి సెప్టెంబర్ 5 వరకు రిపోర్ట్ చేయాల్సి ఉంటుందన్నారు.

## టోల్ ఫ్రీ నెంబర్ పేరుతో కమీషన్లు దండుకుంటున్నారు

### : పొంగులేటిపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర ఆరోపణలు




హైవేలపై వాహనాల వద్ద టోల్ ఫీజు వసూలు చేసినట్లే.. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కమీషన్లు దండుకుంటున్నారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. 22ఏ నిషేధిత జాబితాలో పొరపాటున చేరిన ఆస్తులను సరిచేస్తామని ప్రకటించి తీసుకొచ్చిన 1800 599 4788 టోల్ ఫ్రీ నెంబర్ వెనుక భారీ కుట్ర దాగి ఉందని ఆయన విమర్శించారు. ఆ టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయగానే ఆస్తులను నిషేధిత జాబితా నుంచి తొలగించడానికి 30 శాతం కమీషన్ ఇస్తేనే పని పూర్తి చేస్తామని డీల్ మాట్లాడుతున్నారని ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకులు నేరుగా నిధులు వసూలు చేసుకోవడానికి ఈ నెంబర్‌ను ప్రవేశపెట్టారని మండిపడ్డారు. కష్టపడి సంపాదించుకున్న ఆస్తులను, చివరకు ఇందిరమ్మ ఇళ్లను కూడా నిషేధిత జాబితాలోకి తీసుకెళ్లి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకే కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టారని విమర్శించారు. గతంలో కలెక్టర్లు, ఎమ్మార్వోలకు తెలియకుండానే పొంగులేటి 'భూభారతి' ద్వారా 22 వేల లావాదేవీలు జరిపారని, దీనిపై ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత ఇవ్వలేదని అన్నారు.

## మేము అధికారంలోకి వస్తే ప్రతి పేద కుటుంబానికి ఒక ఎకరం భూమి ఇస్తాం: కవిత




తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ప్రకటన చేశారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే 'భూ లక్ష్మి పథకం' కింద భూమి లేని పేదలకు ఎకరం చొప్పున ఇస్తామని ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భూమి అంటే కేవలం వ్యాపార లావాదేవీలే కావచ్చు కానీ, పేద బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు భూమి, అడవి అంటే పంచప్రాణాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు చేపట్టినా ముందుగా పేదల అసైన్డ్ భూములనే లాక్కుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సోదరులు, భట్టి విక్రమార్క కుటుంబ సభ్యుల దోపిడీ, రాక్షస పాలన సాగుతోందని ఆరోపించారు. ప్రభుత్వం దాదాపు 30 వేల ఎకరాల అసైన్డ్ భూములను లాక్కుందని, ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పినట్లుగా పేదల అసైన్డ్ భూములపై వారికే పూర్తి యాజమాన్య హక్కులు కల్పించాలని సవాల్ విసిరారు.

రేవంత్ రెడ్డి 'మేకవన్నె పులి' లాంటి వారని... ఆయన చెప్పేది సామాజిక న్యాయం అయితే, చేసేది ఆటవిక న్యాయమని విమర్శించారు. కేబినెట్ తో పాటు ప్రభుత్వ సలహాదారులు, ఆర్టీఐ కమిషనర్ల నియామకాల వరకు బడుగు, బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అగ్రవర్ణాలకు ఒక న్యాయం, పేదలకు మరొక న్యాయం నడుస్తోందని మండిపడ్డారు.

## వందేమాతరం అంటే నాటి బ్రిటీష్ పాలకులకు, నేటి కాంగ్రెస్‌కే భయం: బండి సంజయ్



వందేమాతరం గీతం విషయంలో కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న వైఖరిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వందేమాతరం అనగానే ఒకప్పుడు బ్రిటీష్ పాలకులకు ఏ విధమైన భయం కలిగేదో, నేడు కాంగ్రెస్ పార్టీకి సైతం అదే భయం పట్టుకుందని ఆయన ఎద్దేవా చేశారు. ఈ విషయంలో నాటి బ్రిటిష్ పాలకులకు, నేటి కాంగ్రెస్ నాయకులకు మధ్య పెద్దగా వ్యత్యాసం కనిపించడం లేదని ఆయన వ్యాఖ్యానించారు. మంగళవారం హైదరాబాద్‌లో బండి సంజయ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గేల వైఖరి చూసి దేశ ప్రజలంతా విస్మయం చెందుతున్నారని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా వందేమాతరం గీతాలాపనను నిరోధించడం అత్యంత దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. దేశంలో కేవలం కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలు మాత్రమే వందేమాతరాన్ని వ్యతిరేకిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ రెండు పార్టీలకు ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. స్వాతంత్ర్య పోరాట కాలంలో దేశ ప్రజల్లో స్ఫూర్తిని రగిల్చిన ఈ గీతం పట్ల కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరు సరికాదని బండి సంజయ్ హితవు పలికారు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in


# సమానత్వ పోరాటమే పాపన్న గౌడ్‌కు నిజమైన నివాళి

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 18:- రంగారెడ్డి జిల్లా: సామాజిక అసమానతలు, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి బడుగుబలహీన వర్గాలకు అండగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి అన్నారు. పాపన్న గౌడ్ 376వ జయంతి సందర్భంగా మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్ అనంతరం పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అణగారిన వర్గాల హక్కుల కోసం పాపన్న గౌడ్ చేసిన పోరాటం చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చూపిన ధైర్యం యువతకు ఆదర్శమన్నారు. సమాజంలోని ప్రతి వర్గానికీ సమాన అవకాశాలు, హక్కులు అందేలా కృషి చేయాలని సూచించారు. పాపన్న గౌడ్ ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా సామాజిక సామరస్యం, సోదరభావం మరింత బలపడుతుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి కేషురామ్, బీసీ ఫ్రంట్ చైర్మన్ గొరిగే మల్లేష్ యాదవ్, టీపీసీసీ కార్యదర్శి



శివకుమార్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎగ్గిడి సత్తయ్య, నాయకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాల్య మిత్రుడికి అండగా అల్లం బాల కిషోర్ రెడ్డి

## అనారోగ్యంతో బాధపడుతున్న మిత్రుడికి వీడియో కాల్‌లో పరామర్శ.. రూ.25 వేల ఆర్థిక సాయం

గీసుకొండ, ఆగష్టు 18 హైదరాబాద్ ఎస్టేట్: ఏడాది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న బాల్య మిత్రుడికి ప్రముఖ పారిశ్రామికవేత్త అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి అండగా నిలిచారు. గీసుకొండ గ్రామానికి చెందిన వటుకుల మధుసూదన్‌రెడ్డి (45) అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఆయన వీడియో కాల్ ద్వారా పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, అవసరమైన సమయంలో తనను సంప్రదించాలని తెలిపారు. అనంతరం మధుసూదన్‌రెడ్డి కుటుంబానికి తనవంతు సహాయంగా రూ.25 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ మొత్తాన్ని గీసుకొండ సర్పంచ్, జిల్లా నాయకుడు వీరగోని రాజ్‌కుమార్, జిల్లా నాయకుడు అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా మధుసూదన్‌రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనారోగ్య సమయంలో పరామర్శించి ఆర్థిక సాయం అందించినందుకు కుటుంబ సభ్యులు అల్లం బాల





కిషోర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గీసుకొండ సొసైటీ చైర్మన్ రడం శ్రీధర్, మాజీ సర్పంచులు కోల కుమారస్వామి, దౌడు బాబు, మాజీ ఉపసర్పంచ్ పొగాకు బిక్షపతి, సొసైటీ డైరెక్టర్ దౌడు సునీల్, ధోనికల రాములు, వీరగోని రామ్మూర్తి, ఎం.డి. ఖలీల్, బోయ అశోక్, తోట కమలాకర్, దౌడు రవి, చాపర్తి వరుణ్, కోట నర్సయ్య, దౌడు రాజేష్, దౌడు నర్సయ్య, ఇనుముల ప్రభాకర్, మేకల బాబు, మేకల యాకుబ్, చాపర్తి సుమంత్, యాదగిరి కుమార్ పాల్గొన్నారు. మధుసూదన్‌రెడ్డి మిత్రబృందానికి చెందిన పసుల శివన్నారాయణ, చాపర్తి రాజమౌళి, పాకనాటి సురేష్, పొగాకు రాజన్న, పొగాకు శ్రీకాంత్, సయ్యద్ ఇబ్రహీం, తాటికొండ కృష్ణమూర్తి, మేకల దయాకర్, మార్గం నాగేష్, వంగ శ్రీను, నేరెళ్ల వీరన్న, శివరాజ్యం రత్నాకర్, మహేందర్, బంకరాజు కృష్ణ ప్రసాద్, బాలరాజు, మూసుకు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికారమే లక్ష్యం

## - బహుజనులంతా ఏకమై హక్కుల సాధనకు కృషి చేయాలి
## - మార్క సునీల్‌కుమార్ గౌడ్

హనుమకొండ, ఆగష్టు 18 హైదరాబాద్ ఎస్టేట్: బహుజనులంతా ఏకమై రాజ్యాధికార సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్క సునీల్‌కుమార్ గౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా బీజేపీ హనుమకొండ జిల్లా బీసీ మోర్చా ఆధ్వర్యంలో హనుమకొండ చౌరస్తాలోని శివశక్తి స్థల్ వద్ద మంగళవారం పాపన్న గౌడ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మార్క సునీల్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో బహుజనులు తమ హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బహుజనులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించడంలో బీజేపీ ముందుందని అన్నారు. బహుజన వర్గానికి చెందిన నరేంద్ర మోదీ దేశ ప్రధానిగా ఉన్నారని పేర్కొన్నారు. తెలంగాణలోనూ బహుజనులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించేందుకు బీజేపీ కృషి చేస్తోందన్నారు. సామాజిక సమానత్వం, ప్రజల హక్కుల కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కౌన్సిల్ సభ్యుడు వలుస అశోక్‌కుమార్, వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి సందీప్, 9వ డివిజన్ అధ్యక్షుడు కస్తూరి నవీన్, గంద్రాతి రాజు, ఎల్లారెడ్డి, చంద్రశేఖర్, లక్కాకుల రాజ్‌కుమార్, దేవేందర్, దయానంద్, పూర్ణాచారి, ఫయాజ్, విద్యాసాగర్, శ్యామ్, నల్లెల సాయినాథ్,



సమ్మయ్య, రవి, సాయిరాం, రాజు, జాని, ఆర్‌కే మహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# పాపన్న పోరాటం స్ఫూర్తిదాయకం

## - వరంగల్‌లో భారీ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తా
## - ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు

వరంగల్, ఆగష్టు 18 హైదరాబాద్ ఎస్టేట్: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు అన్నారు. పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. హనుమకొండలోనూ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. రెండు కార్యక్రమాలకు ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం పాపన్న గౌడ్ పోరాడారని, ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. పాపన్న గౌడ్ ఒక కులానికే పరిమితమైన నాయకుడు కాదని, పేదలు, బడుగు బలహీన వర్గాల పక్షాన నిలిచిన యోధుడని పేర్కొన్నారు. సాధారణ కుటుంబంలో జన్మించి గీత కార్మికుడిగా కొనసాగిన పాపన్న గౌడ్



అణచివేత, వివక్షకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. ఆయన పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. వరంగల్ నగరంలో పాపన్న గౌడ్ భారీ విగ్రహ ఏర్పాటుకు స్థలం సేకరించే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని నాగరాజు తెలిపారు. ఇందుకోసం ఉమ్మడి జిల్లా గౌడ్ కమిటీ సభ్యులు సమన్వయంతో కృషి చేయాలని కోరారు. హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసే



కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతోందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, జిల్లా అధికార ప్రతినిధి నిమ్మని శేఖర్‌రావు, 1వ డివిజన్ అధ్యక్షుడు చిర్ర రాము, కాకతీయ విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యుడు చిర్ర రాజు, జిల్లా గౌడ్ కమిటీ సభ్యులు, అధికారులు, జిల్లా ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి దాతృత్వం

## నాగసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయానికి రూ.1,00,116 విరాళం

గీసుకొండ, ఆగష్టు 18 హైదరాబాద్ ఎస్టేట్: ఊకల్ హవేలిలోని శ్రీ నాగసుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి గీసుకొండ మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్, సామాజిక సేవకుడు పెగళ్ళపాటి లక్ష్మినారాయణ రూ.1,00,116 విరాళం అందజేశారు.



ఆలయంలో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి పనుల కోసం ఈ మొత్తాన్ని ఆలయ చైర్మన్ తిమ్మాపురం రాజేశ్వర్‌రావుకు అందించారు. ఆలయ అభివృద్ధికి భక్తులు, దాతలు అందిస్తున్న సహకారం మౌలిక సదుపాయాల మెరుగుదలకు దోహదపడుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. లక్ష్మినారాయణ అందించిన విరాళానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల సుదర్శనాచార్యులు, గ్రామ సర్పంచ్ కక్కెర్ల సుభాష్, నేతాజీ సర్వీస్ టీమ్ వ్యవస్థాపకుడు మొగసాని శంకర్, ఎన్పీడీసీఎల్ డీఈ మల్లికార్జున్, కర్ణకంటి రాంమూర్తి, ముల్క సత్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అడ్మిషన్ వేళ ఓ మాట.. టీసీకి మరో మాట!

## ఫీజులు చెల్లిస్తేనే టీసీ, సర్టిఫికెట్లు ఇస్తున్నారని ఎస్ఎఫ్ఐ ఆరోపణ




పరకాల, ఆగష్టు 18 హైదరాబాద్ ఎస్టేట్: విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలలపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ అధ్యక్షుడు బొజ్జ హేమంత్ డిమాండ్ చేశారు. పరకాల పట్టణంలోని ఎస్వీ జూనియర్ కళాశాల ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా హేమంత్ మాట్లాడుతూ.. అడ్మిషన్ల సమయంలో ఎలాంటి ఫీజులు తీసుకోబోమని, స్కాలర్‌షిప్ మొత్తంతోనే చదువు కొనసాగుతుందని చెప్పి విద్యార్థులను చేర్చుకుంటున్నారని ఆరోపించారు. చదువు పూర్తయిన తర్వాత డిగ్రీ, ఇతర ఉన్నత విద్యా కోర్సుల్లో చేరేందుకు టీసీ, సర్టిఫికెట్లు, మెమోలు కోరితే ఫీజులు చెల్లిస్తేనే ఇస్తామని ఒత్తిడి చేస్తున్నారని పేర్కొన్నారు. టీసీ, సర్టిఫికెట్లు సకాలంలో అందక విద్యార్థులు ఉన్నత విద్యలో ప్రవేశాలు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీంతో విద్యార్థుల విద్యా సంవత్సరం నష్టపోయే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. కళాశాలల్లో ఫీజుల వసూళ్లపై విద్యాశాఖ అధికారులు విచారణ చేపట్టి నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల సమస్యపై అధికారులు తక్షణమే స్పందించకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హేమంత్ హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొచ్చు ఈశ్వర్, పరకాల పట్టణ కార్యదర్శి ఎం.డి. అప్రోచ్, నాయకులు అజయ్, అఖిలేష్, శశి, రాంచరణ్, రాహుల్, విక్కీ, లక్ష్మణ్, చింటూ, పవన్, శివ, నాగరాజు, కార్తిక్, విద్యార్థులు పాల్గొన్నారు.

# భీమవరం అయ్యప్ప సాధు.. పౌరోహిత్యంతో పాటు మోడలింగ్‌లోనూ మెరుపులు

## - పూజారిగా వృత్తి ధర్మాన్ని కాపాడుకుంటూనే..

## డాన్సర్‌గా, ఇన్‌స్టాగ్రామ్ ఇన్‌ఫ్లుయెన్సర్‌గా ప్రత్యేక గుర్తింపు

హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్

భీమవరం: పౌరోహిత్యం వృత్తిగా స్వీకరించి తన వృత్తి ధర్మాన్ని కాపాడుకుంటూనే చిన్ననాటి కల అయిన మోడలింగ్ రంగంలో రాణిస్తున్నారు భీమవరం వాసి అయ్యప్ప సాధు. సంప్రదాయ వృత్తితో పాటు తనకు ఇష్టమైన కళారంగాల్లోనూ ముందుకు



సాగుతూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు.చిన్నప్పటి నుంచే మోడలింగ్‌పై అయ్యప్ప సాధుకు ఎంతో ఆసక్తి ఉండేది. తన అభిరుచిని గుర్తించిన కుటుంబ సభ్యులు ఆయనను ఎంతో ప్రోత్సహించారు. పౌరోహిత్యంతో పాటు విద్యార్థి దశలో స్నేహితులు, తోటి విద్యార్థులు కూడా ఆయనకు అండగా నిలిచారు. కుటుంబం, స్నేహితుల ప్రోత్సాహంతో తన కలను సాకారం చేసుకునే దిశగా అడుగులు వేశారు.మోడలింగ్‌తో పాటు డాన్సర్‌గా, ఇన్‌స్టాగ్రామ్ ఇన్‌ఫ్లుయెన్సర్‌గా కూడా అయ్యప్ప సాధు తన ప్రతిభను చాటుకుంటున్నారు. విభిన్న రంగాల్లో తన ప్రతిభను ప్రదర్శిస్తూ కళలతో తన జీవితాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు.

‘గ్యాలక్సీ ఆఫ్ ఇండియా’ విజేతగా..

2026 జూన్‌లో ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎ జుజవత్‌ఓ +ఖ్రీఖ×ఎ శీట ×అఎఖు కార్యక్రమంలో అయ్యప్ప సాధు విజేతగా నిలిచారు. ఈ విజయం తనకు ఎంతో ఆనందాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చిందని ఆయన తెలిపారు. తన ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన ఎ జుజవత్‌ఓ జజూ ప్రసాద్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తన విజయానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో కీలకమని అయ్యప్ప సాధు పేర్కొన్నారు. తనకు అండగా నిలిచిన కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఫాలోవర్లు, శ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరికీ ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.“పౌరోహిత్యం నా వృత్తి ధర్మం.. మోడలింగ్ నా చిన్ననాటి కల. రెండింటినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడం నాకు ఎంతో సంతోషంగా ఉంది. నా విజయానికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు” అని అయ్యప్ప సాధు తెలిపారు.

RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
19 బుధవారం ఆగస్టు 2026



తెలంగాణ వీరత్వానికి, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన గొప్ప యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి 376వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించిన డాక్టర్స్ కాలనీ డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ గారు ఈ సందర్భంగా నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ గారు మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం ఆయన చూపిన ధైర్యం, త్యాగం చిరస్మరణీయమని, పాపన్న గౌడ్ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనందరి బాధ్యత అని తెలిపారు.

## నిడిగొండపెద్దపెండ్యాల హైవేపై భద్రతకు చర్యలు

### ప్రమాదాల నివారణకు చీనాూx అధికారులతో బీజేపీ నేత పెరుమాండ్ల వెంకటేశ్వర్లు చర్చలు

హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్
స్టేషన్‌ఘన్‌పూర్: స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలోని నిడిగొండ నుంచి పెద్దపెండ్యాల వరకు హైవే రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో రహదారి భద్రతకు తక్షణ చర్యలు చేపట్టాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, బీజేపీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు కోరారు. ఈ మేరకు చీనాూx అధికారులను సంప్రదించి నిడిగొండ నుంచి పెద్దపెండ్యాల వరకు హైవేపై ఉన్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా రహదారిపై ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేయడం, ప్రజల రాకపోకలకు అనువుగా లిఫ్ట్ సౌకర్యంతో కూడిన ఫుట్ఓవర్ బ్రిడ్జిలు నిర్మించడం, సర్వీస్ రోడ్లను విశాలంగా ఏర్పాటు చేయడం, అవసరమైన ప్రాంతాల్లో అండర్‌పాస్‌లు నిర్మించడం వంటి పలు సమస్యలను అధికారులకు వివరించారు.
హైవేపై గ్రామాల వద్ద ప్రజలు రోడ్డు దాటే సమయంలో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, పాదచారులు, వాహనదారుల భద్రతకు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వెంకటేశ్వర్లు అధికారులకు తెలిపారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్యల్లో ఇప్పటికే కొన్ని సమస్యలకు పరిష్కారం లభించిందని, మిగిలిన సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో నిరంతరం మాట్లాడుతున్నట్లు వెంకటేశ్వర్లు తెలిపారు. నిడిగొండపెద్దపెండ్యాల మార్గంలోని గ్రామాల ప్రజలకు సురక్షితమైన



రహదారి ప్రయాణం అందించడమే లక్ష్యంగా సమస్యల పరిష్కారం కోసం కృషి కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు.

## 22-ఏ జాబితాపై కలెక్టర్ భరోసా



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 18:-
రంగారెడ్డి జిల్లా: 22-ఏ జాబితాలో పొరపాటుగా నమోదైన నిజమైన పట్టా భూములను సమగ్రంగా పరిశీలించి నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. ఈ విషయంలో భూ యజమానులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. మంగళవారం శంషాబాద్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూ రికార్డుల నిర్వహణ, 22-ఏ జాబితా, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు, రికార్డుల సవరణ ప్రక్రియపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాత, కొత్త సర్వే నంబర్లు, భూ విభజనలు, సరిహద్దులు తదితర అంశాలను అందుబాటులో ఉన్న రికార్డులతో సరిపోల్చి పరిశీలించాలని సూచించారు. పహాణీలు, రిజిస్ట్రేషన్ రికార్డులు, సర్వే వివరాలు, ప్రభుత్వ రికార్డులతో పాటు న్యాయస్థానాల తీర్పులను కూడా పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఒక్క రికార్డును ఆధారంగా చేసుకుని నిర్ణయం తీసుకోకుండా అన్ని ఆధారాలను పరిశీలించాలన్నారు. పట్టణ ప్రాంతాల్లోని ఖూజ భూముల రికార్డులను కూడా ప్రత్యేకంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. +ూ 765 తదితర ఉత్తర్వుల ఆధారంగా గతంలో జరిగిన చర్యలను పరిశీలించి అర్హత ఉన్న భూములపై నిబంధనల మేరకు నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఎవీణూ పరిధిలోని భూములపైనా సమగ్ర పరిశీలన కొనసాగుతోందన్నారు. ప్రభుత్వ భూములు, ప్రభుత్వ ఆస్తులు, చట్టపరంగా 22-ఏ పరిధిలోకి వచ్చే భూములను మాత్రమే జాబితాలో ఉంచేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.ం

## పాపన్న గౌడ్ ఆశయాలు ఆదర్శం

### - మచ్చాపూర్‌లో ఘనంగా 376వ జయంతి వేడుకలు..
### - బహుజనుల కోసం ఆయన పోరాటం చిరస్మరణీయం

గీసుకొండ, ఆగష్టు 18 హైదరాబాద్ ఎస్టేట్:
గీసుకొండ మండలం మచ్చాపూర్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను స్థానిక గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. గౌడ సంఘం అధ్యక్షుడు వల్లుల సారంగపాణి మాట్లాడుతూ బహుజనుల కోసం పోరాడి, అణగారిన వర్గాలకు అండగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం నేటి తరానికి ఆదర్శమన్నారు. సమాజంలో సమానత్వం కోసం ఆయన సాగించిన పోరాటం, అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలు, పోరాట స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో కోల వెంకటస్వామి, పెరుమాండ్ల ప్రవీణ్, ఎరుకొండ కొమురెల్లి, ఎరుకొండ వసుదేవుడు, బత్తిని భాస్కర్, సట్ల శ్రీనివాసు, కోల బుచ్చిబాబు, బుర్ర ఆగయ్య, దూలం శ్రీకాంత్, దేశిని అనిల్, గండు రాజు, దూలం బుచ్చిమధు, దూలం రాకేష్, సునీల్, కుమార్,



రమేష్, రాజు, విలాస్, శ్రావణ్, నరేష్, కుమారస్వామి, ప్రశాంత్, సంతోష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న కుటుంబానికి గౌడ సంఘం అండ

### మృతుడి కుటుంబానికి రూ.10 వేల సాయం..
### కష్టకాలంలో అండగా ఉంటామని భరోసా



గీసుగొండ, ఆగష్టు 18 హైదరాబాద్ ఎస్టేట్: మండలంలోని శాయంపేట హవేలీ గ్రామానికి చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు తాళ్లపెల్లి రాజన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో శాయంపేట, వంచనగిరి గ్రామాల గౌడ సంఘం సభ్యులు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ రాజన్న మృతి కుటుంబానికి తీరని లోటని అన్నారు. కష్టకాలంలో కుటుంబ సభ్యులు అధైర్యపడవద్దని, గౌడ సంఘం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబానికి అండగా నిలవడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడిగా రాజన్న ఎంతోమంది విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించేలా కృషి చేశారని గుర్తుచేశారు. క్రీడారంగంలో ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పులి వెంకటేశ్వర్లు, తండా చంద్రమౌళి, దూలం అనిల్, బొమ్మగాని శ్రీను, పంజాల రవీందర్, తండా సుధాకర్, తాళ్లపెల్లి వేణు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవీ పై ప్రజలకు అవగాహనకు బైక్ ర్యాలీ

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 18:-
రంగారెడ్డి: హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు వ్యాధికి సంబంధించిన అపోహలను తొలగించేందుకు రంగారెడ్డి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం భారీ ద్విచక్ర వాహన ర్యాలీ మన్సురాబాద్ నుండి ఎల్బీనగర్ వరకు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా చేపట్టిన విస్తృత సమాచార, అవగాహన ప్రచారంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ స్వర్ణకుమారి ర్యాలీని ప్రారంభించారు. అదనపు జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ పాపారావు, జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు. హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణకు సంబంధించిన జిల్లా సమగ్ర ప్రచార కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ర్యాలీలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని హెచ్ఐవీ పరీక్ష, సలహా కేంద్రాల సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, యువత, వివిధ శాఖల అధికారులు, జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రతినిధులు ర్యాలీలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనాలపై అవగాహన ఫలకాలు, బ్యానర్లు ప్రదర్శిస్తూ హెచ్ఐవీ నివారణ, సురక్షిత జీవన విధానం, పరీక్షలు, చికిత్సపై సందేశాలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వర్ణకుమారి



మాట్లాడుతూ హెచ్ఐవీపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. హెచ్ఐవీతో జీవిస్తున్న వారిని వివక్షకు గురిచేయకుండా గౌరవంగా చూడాలని తెలిపారు. సందేహాలు, సలహాల కోసం 1097 ఉచిత సహాయవాణిని వినియోగించుకోవాలని సూచించారు.

## ఉత్తమ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం



హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల (ప్రతినిధి)
మండల పరిధిలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ తబిత ను 80 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డు అందుకున్న తహసీల్దారును స్థానిక సర్పంచ్ రాంపాక నాగరాజు శాలువాతో ఘన సన్మానం చేయడం జరిగినది. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని అభివృద్ధి పనులను ఎలాంటి అవకతవకలు జరగకుండా రాజకీయ ధోరణి పోకుండా సమున్నత స్థానం కల్పించి జిల్లాలో మండలం ముందంజలో ఉండేలా చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డానము మధు,మల్యాలరాంమూర్తి, దామోదర్,కుమారస్వామి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో సామాజికన్యాయాన్ని సాధిద్దాం

### బార్ అసోసియేషన్ అధ్యక్షులు చకిలం ఉపేందర్, చొల్లేటి రామకృష్ణ





వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ లో పాపన్న వర్ధంతి బహుజన వీరుడు, గోల్కొండ ఖిల్లాను ఏలిన రాజు సర్దార్ సర్వాయి పాపన్న 376 వ జయంతి వరంగల్ బార్ హాల్ లో మంగళవారం ఘనంగా జరిగింది. వరంగల్, హనుమకొండ బార్ అధ్యక్షులు చకిలం ఉపేందర్, చొల్లేటి రామకృష్ణ లు మాట్లాడుతూ సమస్త పీడిత ప్రజల విముక్తి కోసం సాహసోపేతమైన పోరాటం చేసి గోల్కొండ కోటపై రాజ్య నిర్మాణం చేసిన పాపన్న స్ఫూర్తితో సామాజికన్యాయానికి పెద్ద పీట వేయాలని, న్యాయవాద రంగంలో అణగారిన వర్గాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశంలోనే గొప్ప వీరుడిగా పేరుగాంచిన సర్వాయి పాపన్న వరంగల్ జిల్లా ఖిలాషాపూర్ లో జన్మించడం మనకు గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తీగల జీవన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్, విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిలుకర శ్రీనివాస్ మాట్లాడుతూ కడు పేదరికంలో జన్మించి భూస్వాముల దగ్గర కూలీ చేసుకునే పాపన్న పీడిత ప్రజల కష్టాలను చూసి చలించి ప్రజలను చైతన్యం చేసి, ప్రజల చేత యుద్ధం చేపించి అంతిమంగా ఆనాటి మొగల్ రాజ్యాన్ని హస్తగతం చేసుకొని ప్రజా రాజ్యాన్ని ఏర్పాటు చేయడం భారతదేశంలోనే గొప్ప విషయమని అన్నారు. పాపన్న లాంటి ఎందరో బహుజన మహా వీరులు దేశంలో విముక్తి పోరాటాలు చేసి విజయాలు సాధించారని, తీవ్ర నిర్బంధం, ఎలాంటి సౌకర్యాలు లేని కాలంలో పీడిత ప్రజలను చైతన్యం చేసి విముక్తి పోరాటాలను విజయవంతం చేసి రాజ్యాలను ఏలిన ఛత్రపతి శివాజీ, పండుగ సాయన్న, సాహుమహారాజ్ లాంటి వీరుల స్ఫూర్తితో బహుజన రాజ్య స్థాపనకు కృషి చేయాలని అన్నారు. మూడు వందల ఏండ్ల క్రితమే తన రాజ్య పాలనలో సామాజికన్యాయాన్ని అమలు చేసిన పాపన్న స్ఫూర్తితో నేటి రాజ్యంలో సకల సామాజిక రంగాల్లో జనాభా దామాషా ప్రకారం వాటా దక్కాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శులు నాగేంద్రచారి, ఉడుగొండ నరేందర్, ఉపాధ్యక్షులు సాంబశివరాజు, రఘుపతి, మహిళా ఉపాధ్యక్షులు లలిత కుమారి, వనజ, బార్ అసోసియేషన్ నాయకులు జంగ స్వప్న, ఎస్ కవిత, ఆడెపు సునీల్, ఉమా మహేశ్వరి, గోదిశాల సుజాత, పూసపెల్లి శ్రీనివాస్, మహేందర్ తో పాటు న్యాయవాదులు బత్తిని రమేష్ గౌడ్, శ్రీధర్, రామనాథం, కోటేశ్వరరావు, కిషన్ గౌడ్, పైళ్ల సంతోష్ తదితరులు హాజరై పాపన్న చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులు అర్పించారు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
19 బుధవారం ఆగస్టు 2026

# రోడ్డు భద్రతే లక్ష్యం.. బాధ్యతగా డ్రైవింగ్ చేయాలి

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 18:- షాద్‌నగర రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ట్రాఫిక్ ఏసీపీ ఎ. చంద్రశేఖర్ సూచించారు. షాద్‌నగర్‌లోని బుగ్గారెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఫ్యూచర్ సిటీ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై మెగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 500 మందికి పైగా ఆటో డ్రైవర్లు, ఇతర వాహనదారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించడం ప్రమాదాలకు ప్రధాన కారణాలని తెలిపారు. వాహనదారులు సీట్‌బెల్ట్ ధరించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు సూచికలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రాంగ్‌రూట్‌లో వెళ్లడం, ప్రమాదకరంగా ఓవర్‌టేక్ చేయడం మానుకోవాలని, ఇతర వాహనాల మధ్య తగినంత దూరం పాటించాలని కోరారు.

ఆటో డ్రైవర్లు మరింత అప్రమత్తంగా వ్యవహరించి నిర్ణీత వేగ పరిమితుల్లో వాహనాలు నడపాలని, వాహనాల ఫిట్‌నెస్‌ను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. పాదచారులు, ద్విచక్ర వాహనదారుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో షాద్‌నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి. శంకరయ్య, ట్రాఫిక్ సిబ్బంది, ఆటో యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం ఏసీపీ ఆధ్వర్యంలో 500 మందికి పైగా డ్రైవర్లు రోడ్డు



భద్రత ప్రతిజ్ఞ చేశారు. ప్రమాదాల నివారణకు పోలీసులకు సహకరిస్తామని ప్రతిజ్ఞ చేశారు.



దళిత విలేకర్ =దీ న్యూస్ రిపోర్టర్ పుల్ల రవితేజ పై దాడి చేసిన వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు మరియు అత్యాయత్నం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి రిమాండ్ చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ కొత్తూరి రవీందర్,, సామాజిక ఉద్యమకారుడు ఎలుకటి రాజయ్య మాదిగ లు డిమాండ్ చేసారు... ఈ సందర్భంగా భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నటివంటి భాధితుడు పుల్ల రవితేజని కలిసి పరామర్శించడం జరిగింది..దళిత విలేకరి ని అతని ఇంటికి వెళ్లి తీవ్రంగా కొట్టడం వల్ల స్పృహ తప్పిపోయి కింద పడగ చనిపోయినాడు అని అనుకుని అక్కడే నిశ్చేష్టురాలై ఉన్న రవితేజ భార్య పై కనీసం మహిళ అని కూడా చూడకుండా ఇష్టం వచ్చినట్లు కొట్టి నోరు మూసి గొంతు నొక్కే ప్రయత్నం చేశారు.. ఇంత నాగరికత అభివృద్ధి చెందుతున్న ఈ ప్రస్తుత రోజుల్లో కులం అహంకారం చూసుకుని ఒక మాదిగ పత్రిక విలేకరిపై దాడి చేసిన కాంగ్రెస్ పార్టీ భూపాల్ పెల్లి ఎమ్మెల్యే తన అనుచరలైన ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు తీవ్ర మైన దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి ాాజ ాా అట్రసిటీ కేసు మరియు హత్యాయత్నం కేసు నమోదు చేయాలి రిమాండ్ చేయాలనీ డిమాండ్ చేసారు...లేనియెడల కలిసి వచ్చిన అన్ని సంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళన లు నిర్వహిస్తామని హెచ్చరించారు... భూపాలపల్లి మీాా గండ్ర సత్యనారాయణ రావుకి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే వారిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు... కులం కోణంలో ఆలోచించి మీాా గారు ఏమైనా కేసు ని నీరు గార్చే ప్రయత్నం చేస్తే మాదిగల దెబ్బ ఏంటో రుచి చూపిస్తామని హెచ్చరించారు....ఈ కార్యక్రమం లో వీాాా-ాా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్,, జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల సతీష్ మాదిగ,, భూపాలపల్లి జిల్లా నియోజకవర్గ ఇంచార్జి శీలపాక హరీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పాపన్న స్ఫూర్తితో రాజ్యాధికారం

## బీసీలతో పాటు అణగారిన వర్గాలకు సముచిత వాటా సాధించాలి కుమార్ గాడ్గే



వరంగల్, ఆగష్టు 18 హైదరాబాద్ ఎస్టేట్: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో బీసీ రాజ్యాధికారం కోసం ఉద్యమించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర నాయకుడు చాపర్తి కుమార్ గాడ్గే పిలుపునిచ్చారు. పోచమ్మైదాన్ చౌరస్తాలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పెండేల సంపత్ పటేల్ ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్ గాడ్గే పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుమార్ గాడ్గే మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆత్మగౌరవం, సామాజిక సమానత్వం, పీడిత ప్రజల హక్కుల కోసం పాపన్న గౌడ్ పోరాడారని కొనియాడారు. సామాన్య ప్రజలను ఏకం చేసి అప్పటి సామాజిక ఆధిపత్యాలను ప్రశ్నించిన ఆయన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పెండేల సంపత్ పటేల్ మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, ఇతర అణగారిన వర్గాలకు రాజ్యాధికారంలో సముచిత వాటా కల్పించడమే తమ పార్టీ లక్ష్యమన్నారు. తీన్మార్ మల్లన్న నాయకత్వంలో ప్రజా పోరాటాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. కుల, ఆర్థిక, సామాజిక వివక్షలకు తావులేకుండా పేదలకు విద్య, వైద్యం, ఉపాధి, గౌరవప్రదమైన జీవనం అందేలా కృషి చేయడమే పాపన్న గౌడ్‌కు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగెం సరూప, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ధర్మపురి రామారావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు గరిగే సుమతి, అఖిలభారత మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కేడల ప్రసాద్ పటేల్, జిల్లా ప్రధాన కార్యదర్శి తునికి సురేష్ గౌడ్, జిల్లా మహిళా కార్యదర్శి కుచన సునీత, జిల్లా ఉపాధ్యక్షురాలు రాచర్ల రచన, దాసరి శ్రీదేవి, నూతి స్రవంతి, చారుకొండ సంధ్యారాణి, గరిగే జశ్వంత్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ వైద్య కళాశాలలో ఘనంగా మెగా ప్లాంటేషన్ వన మహోత్సవం

## - విద్యార్థులు ఒక్కొక్కరు ఒక మొక్కను దత్తత తీసుకుని సంరక్షించాలి



హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ

వరంగల్ కాకతీయ వైద్య కళాశాల, వరంగల్ పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కళాశాల యాజమాన్యం సహకారంతో కాకతీయ వైద్య కళాశాల ప్రాంగణంలో మెగా ప్లాంటేషన్ వన మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు డా. కస్తూరి శ్రీధర్ నేతృత్వంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో డాక్టర్ దివాకర్ ఎన్ఆర్ఐ, పూర్వ విద్యార్థి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో వెయ్యికి పైగా మొక్కలను నాటారు.

యువతకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తాను

పూర్వ విద్యార్థి డాక్టర్ దివాకర్

ఈ సందర్భంగా డాక్టర్ దివాకర్ ఎన్నారై, పూర్వ విద్యార్థి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వృక్షో రక్షతి రక్షితః అనే భావనతో మొక్కలను కాపాడితే అవే మనలను కాపాడతాయని పేర్కొన్నారు. మొక్కలు నాటడం ఒక్కరోజు కార్యక్రమంగా కాకుండా నిరంతర బాధ్యతగా భావించాలని సూచించారు. వైద్య విద్యార్థులు ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను దత్తత తీసుకుని, దానికి క్రమం తప్పకుండా నీరు పోసి సంరక్షించాలనీ పిలుపునిచ్చారు. తాము వైద్య కళాశాలలో ఐదేళ్లు చదువు పూర్తి చేసే సమయానికి, తాము దత్తత తీసుకున్న మొక్క కూడా ఐదేళ్ల పాటు పెరిగి పెద్దదిగా మారేలా బాధ్యత తీసుకోవాలని అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నిర్మించడంతో పాటు అనేక వ్యాధులను నివారించేందుకు కూడా దోహదపడుతుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు అమెరికాలోని తమ సంస్థలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని, నిరుద్యోగులకు సంబంధించి వీసా అందించి, తమ సంస్థలో ఉపాధి కల్పిస్తానని, తద్వారా నిరుద్యోగాన్ని రూపుమాపడమే తమ లక్ష్యమని తెలిపారు. అంతేకాకుండా పేద ప్రజలకు రాబోయే రోజుల్లో తమ సంస్థ ద్వారా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. తద్వారా ఈ నెల పై పుట్టినందుకు రుణం తీసుకునే అవకాశం రావడం చాలా అదృష్టం అని అన్నారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు డా. కస్తూరి శ్రీధర్ మాట్లాడుతూ, కాకతీయ వైద్య కళాశాలతో పూర్వ విద్యార్థులకు ఉన్న అనుబంధం, కళాశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలనే బాధ్యతను ఈ కార్యక్రమం ద్వారా చాటుతున్నామని తెలిపారు. అటవీ శాఖ అధికారులు అందించిన సహకారానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉచితంగా పెద్ద సంఖ్యలో మొక్కలను అందించిన అటవీ శాఖ అధికారులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, కాకతీయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. మోహన్ దాస్, ప్రొఫెసర్లు, సీనియర్ వైద్యులు, పూర్వ విద్యార్థులు, వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ డెవలప్‌మెంట్ రీసెర్చ్ & ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్

## --- పీజీ డిప్లొమా ఇన్ డెవలప్‌మెంట్ బ్యాంకింగ్ & పీజీ డిప్లొమా ఇన్ అర్బన్ డెవలప్‌మెంట్ (బెంగళూరు) ---ప్రొఫెసర్ పి. నర్సింగ్ రావు,

హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి)తెలంగాణ రాష్ట్రం అగర్తలా (త్రిపుర)లో యు (యు.డి.ఆర్.టి.ఐ) శిక్షణా కార్యక్రమం హైదరాబాద్‌కు చెందిన 'అర్బన్ డెవలప్‌మెంట్ రీసెర్చ్ & ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్' (యు.డి.ఆర్.టి.ఐ), త్రిపుర రాష్ట్ర రాజధాని అయిన అగర్తలాలో, అక్కడి మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగుల కోసం "ఉద్యోగుల సామర్థ్య పెంపుదల & నైపుణ్యాభివృద్ధి వ్యూహాలు" అనే అంశంపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా, యు.డి.ఆర్.టి.ఐ కి చెందిన ముగ్గురు సభ్యుల బృందం 19-08-2026న అగర్తలాకు వెళ్లనుంది. శిక్షణా కార్యక్రమ వివరాలు కింద ఇవ్వబడ్డాయి.

యు.డి.ఆర్.టి.ఐ బృంద వివరాలు:

ప్రొఫెసర్ నర్సింగ్ రావు ప్యారసాని, వ్యవస్థాపకులు & డైరెక్టర్. ఇంజనీర్ శ్రీ అజ్మీరా కృష్ణ, డైరెక్టర్ (ఓ&ఎం), హెచ్.ఎం.డబ్ల్యూ .ఎస్.ఎస్.బి, హైదరాబాద్. శ్రీ పి. సాయి కిరణ్, ఆఫీస్ ఎగ్జిక్యూటివ్.

శిక్షణా కార్యక్రమ వివరాలు:



మున్సిపల్ ఆదాయ పెంపుదల విధానాలు - ప్రొఫెసర్ నర్సింగ్ రావు ప్యారసాని ద్వారా. నీటి సరఫరా & నిర్వహణ వ్యవస్థలు - ఇంజనీర్ శ్రీ అజ్మీరా కృష్ణ ద్వారా. శిక్షణా కార్యక్రమ షెడ్యూల్: 19 & 20 ఆగస్టు, 2026 - మున్సిపల్ కార్పొరేషన్ల పనితీరుపై సమగ్ర అధ్యయనం. 21 ఆగస్టు, 2026 - ఒక రోజు వర్క్‌షాప్ (పూర్వాహ్నం & అపరాహ్నం).యు.డి.ఆర్.టి.ఐ ని ప్రొఫెసర్ నర్సింగ్ రావు ప్యారసాని ఆగస్టు 2001లో హైదరాబాద్‌లోని డాక్టర్ ఎ.ఎస్. రావు నగర్‌లో స్థాపించారు. దేశవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగులకు శిక్షణ ఇవ్వడంపై ఈ సంస్థ దృష్టి సారిస్తుంది. విశాఖపట్నం, హైదరాబాద్, వరంగల్, ముంబై, నాసిక్, గౌహతి, అహ్మదాబాద్, నాగ్‌పూర్, అహ్మద్‌నగర్ వంటి దేశంలోని అనేక నగరాల్లో నిర్వహించిన శిక్షణా కార్యక్రమాలలో యు.డి.ఆర్.టి.ఐ అనేక అంశాలను కవర్ చేసింది. ఇప్పటివరకు, ఈ సంస్థ దేశవ్యాప్తంగా వివిధ పట్టణ స్థానిక సంస్థలలో (యు ఎల్ బి ఎస్) సుమారు 75 శిక్షణా కార్యక్రమాలను నిర్వహించింది. సేవా సామర్థ్యాన్ని మెరుగుపరచడం ద్వారా పట్టణ స్థానిక సంస్థల (యు ఎల్ బి ఎస్) ప్రతిష్టను పెంచే లక్ష్యంతో, నైపుణ్య అభివృద్ధి వ్యూహాల ద్వారా ఉద్యోగుల పనితీరును మెరుగుపరచడంపై ఈ సంస్థ ప్రధానంగా దృష్టి సారిస్తుంది.

ఈ విధంగా, (యు డి ఆర్ టీ ఐ )గ్రేటర్ హైదరాబాద్ నగరం యొక్క ప్రతిష్టను జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలలో ఉన్నత స్థాయికి తీసుకువెళ్లడానికి కృషి చేస్తోంది.

# చార్వకడాక్టర్ సింధు రాణి వివాహ రిసెప్షన్‌కు డాక్టర్ పిట్టా వరప్రసాద్ హాజరు





హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి

విజయవాడ:ఆగష్టు 17: ఆలపాటి సురేష్ కుమార్, ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ గారి కుమారుడు చార్వక, డాక్టర్ సింధు రాణిల వివాహ రిసెప్షన్ వేడుక విజయవాడలోని ఏ-కన్వెన్షన్‌లో ఘనంగా జరిగింది.ఈ వివాహ రిసెప్షన్ వేడుకకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారితో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, పురప్రముఖులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారుఈ సందర్భంగా రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పిట్టా వరప్రసాద్, ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ విఠల్ వివాహ రిసెప్షన్‌కు హాజరై చార్వకడాక్టర్ సింధు రాణి దంపతులను ఆశీర్వదించారు.శు ఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, రాజకీయ, సామాజిక ప్రముఖుల సమక్షంలో జరిగిన ఈ వేడుక ఆహ్లాదకరమైన వాతావరణంలో ఘనంగా నిర్వహించబడింది.

# పెద్ది విగ్రహం తొలగింపుపై నరేందర్ ఆగ్రహం

## కక్ష సాధింపు రాజకీయాలు సరికావు.. ప్రతి గ్రామంలో విగ్రహాలు ఏర్పాటు చేస్తాం



వరంగల్, ఆగష్టు 18 హైదరాబాద్ ఎస్టేట్: దివంగత మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమ నేత పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహాన్ని తొలగించడం కక్ష సాధింపు రాజకీయాలకు నిదర్శనమని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆరోపించారు. మంగళవారం తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పెద్ది సుదర్శన్‌రెడ్డి విశేషంగా పనిచేశారని, పాఖాల ప్రాంతానికి గోదావరి జలాలు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని నరేందర్ అన్నారు. అలాంటి ఉద్యమ నేత విగ్రహాన్ని తొలగించడం ఆయన కుటుంబ సభ్యులు, అభిమానుల మనోభావాలను దెబ్బతీయడమేనన్నారు. విగ్రహం తొలగింపుపై ప్రభుత్వం పునరాలోచించాలని డిమాండ్ చేశారు. విగ్రహ ఏర్పాటుకు అవసరమైన అనుమతులు లేవని, స్థలం విషయంలో నిబంధనల సమస్య ఉందని అధికారులు చెబుతున్న నేపథ్యంలో తీసుకున్న చర్యపై నరేందర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధికార యంత్రాంగాన్ని ఉపయోగించి రాజకీయ కక్ష సాధింపునకు పాల్పడుతున్నారని ఆరోపించారు. విగ్రహ ఏర్పాటుకు సంబంధించిన వ్యవహారంలో తనపై కేసు నమోదు చేయడాన్ని కూడా ఆయన తప్పుబట్టారు. బాలసుబ్రహ్మణ్యం విగ్రహ ఏర్పాటుకు అనుమతిస్తూ, తెలంగాణ ఉద్యమ నేత పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహాన్ని తొలగించడంపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని నరేందర్ కోరారు. ప్రజల మనోభావాలను గౌరవించి నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఒకచోట విగ్రహాన్ని తొలగించినా నియోజకవర్గంలోని ప్రతి మండలం, గ్రామంలో పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని నరేందర్ తెలిపారు. పెద్ది ఆశయాలను ప్రజలే ముందుకు తీసుకెళ్తారని అన్నారు. ప్రజల మనోభావాలను ప్రభుత్వం, అధికార యంత్రాంగం గుర్తించాలని కోరారు. విగ్రహం తొలగింపు వ్యవహారంపై ప్రజల్లో నెలకొన్న అసంతృప్తికి రానున్న ఎన్నికల్లో ప్రజలే సమాధానం చెబుతారని నరేందర్ అన్నారు. పెద్ది కుటుంబం, అభిమానుల మనోభావాలను గౌరవించి వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించాలని కోరారు. సమావేశంలో వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
19 బుధవారం ఆగస్టు 2026

# ఓకే చిత్రంలో... ప్రపంచం

## ఆగస్టు 19 ..ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



ఒక ఫోటో... వెయ్యి మాటలు చెబుతుంది. ఒక క్షణాన్ని కెమెరాలో బంధించడం మాత్రమే ఫోటోగ్రఫీ కాదు. ఒక మనిషి భావోద్వేగాన్ని, ఒక సమాజం జీవితాన్ని, ఒక కాలం చరిత్రను భవిష్యత్ తరాలకు అందించే శక్తివంతమైన మాధ్యమం ఫోటోగ్రఫీ. అందుకే ఫోటోగ్రఫీని కళగా మాత్రమే కాకుండా చరిత్రకు సాక్ష్యంగా, జర్నలిజానికి ఆయుధంగా, జ్ఞాపకాలకు ప్రతిరూపంగా భావిస్తారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 19న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం జరుపుకుంటారు.

ఫోటోగ్రఫీ చరిత్ర దాదాపు రెండు శతాబ్దాల ప్రయాణం. 1839లో ఫ్రాన్స్‌లో డాగ్యురియోటైప్ ప్రక్రియను అధికారికంగా ప్రకటించడం ఫోటోగ్రఫీ చరిత్రలో కీలక ఘట్టంగా నిలిచింది. ఆ తర్వాత కెమెరా సాంకేతికతలో అనేక మార్పులు వచ్చాయి. ఒకప్పుడు ఒక ఫోటో తీయడానికి ఎంతో సమయం, ఖర్చు, ప్రత్యేక పరికరాలు అవసరమయ్యేవి. ఫిల్మ్ కెమెరాల కాలంలో ఫోటో తీసిన తర్వాత ఫిల్మ్‌ను డెవలప్ చేయాల్సి వచ్చేది.

కానీ డిజిటల్ టెక్నాలజీ వచ్చిన తర్వాత ఫోటోగ్రఫీ సామాన్యుల చేతుల్లోకి వచ్చింది. ప్రస్తుతం స్మార్ట్‌ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరూ ఫోటోగ్రాఫర్‌గా మారే అవకాశం ఉంది. ఒక్క క్లిక్‌తో ఫోటో తీయడం, వెంటనే ప్రపంచంతో పంచుకోవడం సాధారణమైపోయింది.మనిషి జీవితంలో ఎన్నో క్షణాలు కాలంతో కలిసి మాయమైపోతాయి. కానీ ఒక ఫోటో ఆ క్షణాన్ని సంవత్సరాల పాటు మన కళ్ల ముందు నిలబెడుతుంది. చిన్ననాటి జ్ఞాపకాలు, కుటుంబ సభ్యులతో గడిపిన సందర్భాలు, పండుగలు, పెళ్లిళ్లు, స్నేహితులతో గడిపిన సమయాలు... ఇవన్నీ ఫోటోల రూపంలో మన జీవితంలో నిలిచిపోతాయి.కొన్నిసార్లు ఒక పాత ఫోటో మనల్ని ఎన్నో సంవత్సరాల వెనక్కి తీసుకెళుతుంది. మనతో లేని వ్యక్తులను, మనం మరిచిపోయిన ప్రదేశాలను, గతంలో జరిగిన సంఘటనలను మళ్లీ గుర్తుచేస్తుంది. అందుకే ఫోటోగ్రఫీని "కాలాన్ని నిలిపే కళ" అని చెప్పవచ్చు.జర్నలిజంలో ఫోటోగ్రఫీకి ప్రత్యేక స్థానం ఉంది.వార్తా ప్రపంచంలో ఫోటోగ్రఫీ పాత్ర అత్యంత కీలకం. ఒక సంఘటనను వంద పదాల్లో వివరించినా కలిగే ప్రభావం కంటే, ఆ సంఘటనను ప్రతిబింబించే ఒక మంచి ఫోటో మరింత బలమైన ప్రభావాన్ని చూపగలదు.

ప్రకృతి వైపరీత్యాలు, వరదలు, కరువు, రైతుల సమస్యలు, సామాజిక ఉద్యమాలు, రాజకీయ పరిణామాలు, ప్రమాదాలు, క్రీడా విజయాలు, సాంస్కృతిక కార్యక్రమాలు... ఇలా సమాజంలో జరిగే ప్రతి ముఖ్యమైన ఘటనకు ఫోటో ఒక దృశ్య సాక్ష్యంగా నిలుస్తుంది.

ఒక మంచి ఫోటో జర్నలిస్టు కేవలం కెమెరాను ఉపయోగించడు. సంఘటన వెనుక ఉన్న కథను అర్థం చేసుకుంటాడు. సరైన సమయంలో సరైన దృశ్యాన్ని గుర్తించి, సమాజానికి చూపిస్తాడు. అందుకే ఫోటో జర్నలిజం ఒక బాధ్యతతో కూడిన వృత్తి.పల్లెటూరి జీవితం, రైతు కష్టం, పొలాల్లో పనిచేసే మహిళలు, మట్టి ఇళ్లు, పల్లె పండుగలు, జానపద కళలు, సంప్రదాయ వృత్తులు... ఇవన్నీ మన సంస్కృతిలో భాగం. కానీ ఆధునిక జీవనశైలిలో అనేక సంప్రదాయాలు కనుమరుగవుతున్నాయి.

ఇలాంటి సందర్భాల్లో ఫోటోగ్రఫీ వాటిని భద్రపరిచే ఒక ముఖ్యమైన సాధనం. ఒక గ్రామంలోని వందేళ్ల నాటి ఇల్లు, అరుదైన వృత్తి చేస్తున్న కళాకారుడు, పాత వ్యవసాయ పద్ధతి, స్థానిక పండుగ లేదా జానపద కళాకారుడి ఫోటో భవిష్యత్ తరాలకు విలువైన డాక్యుమెంట్‌గా మారవచ్చు.

తెలుగు రాష్ట్రాల్లోని పల్లెలు, గోదావరి పరివాహక ప్రాంతాలు, తెలంగాణ గ్రామీణ జీవనం, చెరువులు, పంట పొలాలు, జానపద సంస్కృతి... ఫోటోగ్రాఫర్లకు అద్భుతమైన దృశ్య ప్రపంచాన్ని అందిస్తున్నాయి.

స్మార్ట్‌ఫోన్ కెమెరాల అభివృద్ధితో ఫోటోగ్రఫీ మరింత ప్రజాస్వామ్యమైంది. ఖరీదైన కెమెరా లేకపోయినా మంచి ఫోటో తీయగల పరిస్థితి ఏర్పడింది.

మొబైల్ ఫోటోగ్రఫీలోకంపోజిషన్, లైటింగ్, యాంగిల్, టైమింగ్ వంటి అంశాలపై అవగాహన ఉంటే అద్భుతమైన ఫోటోలు తీయవచ్చు. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల వల్ల గ్రామాల్లోని ప్రతిభావంతులైన ఫోటోగ్రాఫర్లకు కూడా ప్రపంచ స్థాయిలో గుర్తింపు లభిస్తోంది.

అయితే సాంకేతిక పరికరం కంటే ఫోటోగ్రాఫర్ చూపు ముఖ్యమైనది. ఖరీదైన కెమెరా ఉన్నంత మాత్రాన మంచి ఫోటో వస్తుందనేది నిజం కాదు. ఒక సాధారణ కెమెరాతో తీసిన భావోద్వేగపూరితమైన చిత్రం కూడా ప్రపంచాన్ని కదిలించగలదు.

**ఫోటోగ్రఫీ ఒక కళ, ఒక వృత్తి**

నేటి రోజుల్లో ఫోటోగ్రఫీ ఒక పెద్ద కెరీర్ అవకాశంగా కూడా మారింది. వెడ్డింగ్ ఫోటోగ్రఫీ, ఫ్యాషన్ ఫోటోగ్రఫీ, వైల్డ్‌లైఫ్ ఫోటోగ్రఫీ, ట్రావెల్ ఫోటోగ్రఫీ, ప్రొడక్ట్ ఫోటోగ్రఫీ, ఫుడ్ ఫోటోగ్రఫీ, ఫోటో జర్నలిజం, సినిమా స్టిల్ ఫోటోగ్రఫీ వంటి అనేక విభాగాలు ఉన్నాయి.

సోషల్ మీడియా, డిజిటల్ మార్కెటింగ్, ఆన్‌లైన్ బిజినెస్‌ల విస్తరణతో మంచి ఫోటోగ్రాఫర్లకు డిమాండ్ మరింత పెరిగింది. యువత తమ సృజనాత్మకతను వృత్తిగా మార్చుకునే అవకాశం ఫోటోగ్రఫీ ద్వారా లభిస్తోంది.

**బాధ్యత కూడా అంతే ముఖ్యం**

ఫోటోగ్రఫీ శక్తివంతమైన మాధ్యమం కాబట్టి దానిని బాధ్యతగా ఉపయోగించాలి. ఇతరుల వ్యక్తిగత జీవితానికి భంగం కలిగించేలా ఫోటోలు తీయడం, అనుమతి లేకుండా వ్యక్తిగత చిత్రాలను ప్రచారం చేయడం, తప్పుడు సమాచారాన్ని సృష్టించేలా చిత్రాలను మార్చడం వంటి చర్యలు సమాజానికి నష్టం కలిగించవచ్చు.ముఖ్యంగా జర్నలిజంలో ఫోటో నిజాన్ని ప్రతిబింబించాలి. సంచలనానికి కోసం బాధితుల గౌరవాన్ని దెబ్బతీసే చిత్రాలను ఉపయోగించకుండా మానవీయ విలువలను కాపాడాల్సిన బాధ్యత ఫోటోగ్రాఫర్లపై ఉంది.

**భవిష్యత్తులో ఫోటోగ్రఫీ**

కృత్రిమ మేధస్సు, కంప్యూటేషనల్ ఫోటోగ్రఫీ, డ్రోన్ కెమెరాలు, 360–డిగ్రీ కెమెరాలు, అధునాతన మొబైల్ కెమెరాలు ఫోటోగ్రఫీ రూపాన్ని వేగంగా మార్చుతున్నాయి. భవిష్యత్తులో మనం ఊహించని స్థాయిలో చిత్రాలను సృష్టించే సాంకేతికత అందుబాటులోకి రావచ్చు.

అయితే టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందినా, ఒక నిజమైన క్షణాన్ని గుర్తించి దాన్ని అర్థవంతంగా బంధించే మానవ దృష్టి విలువ మాత్రం ఎప్పటికీ తగ్గదు.ఫోటోగ్రఫీ అంటే కేవలం కెమెరా క్లిక్ కాదు. అది ఒక క్షణానికి శాశ్వతత్వం ఇవ్వడం. ఒక మనిషి జీవితాన్ని చెప్పడం. ఒక సమాజాన్ని ప్రతిబింబించడం. ఒక కాలాన్ని భద్రపరచడం. ఒక చరిత్రకు సాక్ష్యంగా నిలవడం.

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా కెమెరా వెనుక నిలబడి ప్రపంచాన్ని మనకు చూపిస్తున్న ప్రతి ఫోటోగ్రాఫర్‌కు అభినందనలు. వారు బంధించే ప్రతి చిత్రం మనకు ఒక కథ చెబుతుంది. కొన్ని కథలు ఆనందాన్ని పంచుతాయి. కొన్ని కన్నీళ్లు తెప్పిస్తాయి. మరికొన్ని మనల్ని ఆలోచింపజేస్తాయి.

ఎందుకంటే... ఒక మంచి ఫోటో కేవలం కనిపించదు . అది మనసులో నిలిచిపోతుంది.



ప్రశాంత్ వకుళాభరణం
సీనియర్ జర్నలిస్ట్
9951666160

# "సామాజిక న్యాయానికి స్ఫూర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్
## నేటి తరానికి రాజ్యాధికార చైతన్యం"

హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ

సుమారు 376 సంవత్సరాల క్రితం, 1650 ఆగస్టు 18న తెలంగాణ గడ్డపై ఒక మహోన్నత వ్యక్తిత్వం ఆవిర్భవించింది. ఆయనే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.

సామాన్య కుటుంబంలో జన్మించి, తన కాలంలోని సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలను ప్రశ్నిస్తూ, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరుడిగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు.

పాపన్న కేవలం ఒక యుద్ధ వీరుడు కాదు. కోటలను జయించిన సైనిక నాయకుడిగా మాత్రమే ఆయనను చూడటం ఆయన చారిత్రక ప్రాధాన్యతను పరిమితం చేయడమే అవుతుంది. గోల్కొండ కోటను ఏలిన బహుజన చక్రవర్తిగా వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలను సమీకరించి, అప్పటి ఆధిపత్య వ్యవస్థలను సవాలు చేసిన ప్రజా నాయకుడిగా ఆయన తెలంగాణ ప్రజల జ్ఞాపకాల్లో చిరస్థాయిగా నిలిచారు.

ఆయన గాథలో ఆత్మగౌరవం, సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజా భాగస్వామ్యం, అధికారంలో భాగస్వామ్యం వంటి విలువలు అంతర్లీనంగా కనిపిస్తాయి.

**పాపన్న నాటిన సామాజిక న్యాయ విత్తనం**

17వ శతాబ్దంలోనే సామాజికంగా వెనుకబడిన, అణగారిన వర్గాల ప్రజలను ఏకం చేసి తన పోరాటానికి పునాది వేసిన పాపన్న, అధికారం కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమై ఉండాల్సిన అవసరం లేదని తన కార్యాచరణ ద్వారా చాటిచెప్పిన ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందారు.

ఆయన పోరాటం మనకు ఒక గొప్ప సందేశాన్ని అందిస్తుంది:
మనిషికి గౌరవం ఉండాలి.
అన్యాయానికి వ్యతిరేకంగా నిలబడాలి.
అణగారిన వర్గాలకు అవకాశాలు కల్పించాలి.
అధికారంలో అందరికీ భాగస్వామ్యం ఉండాలి.

అందుకే నేటికీ బహుజన సమాజానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఒక చారిత్రక వీరుడు మాత్రమే కాదు; ఆత్మగౌరవానికి ప్రతీక, సామాజిక న్యాయానికి స్ఫూర్తి, సమానత్వానికి చిహ్నం.

గోల్కొండతో సహా అనేక కోటలపై తన ప్రభావాన్ని స్థాపించిన పాపన్న సైనిక ప్రతిభతో పాటు తన కాలంలోని రాజకీయ వ్యవస్థలను సవాలు చేసిన నాయకుడిగా చరిత్రలో నిలిచారు. ఆయనతో అనుబంధం ఉన్న ఖిలాషాపూర్ కోటను చారిత్రక వారసత్వ కట్టడంగా అభివృద్ధి చేయడానికి తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టడం కూడా ఆయన చారిత్రక ప్రాధాన్యతకు నిదర్శనం.

**నేటి సామాజిక న్యాయానికి పాపన్న ఆలోచనలు ఎందుకు అవసరం?**

నేడు దేశవ్యాప్తంగా, ముఖ్యంగా తెలంగాణలో సామాజిక న్యాయం గురించి విస్తృతమైన చర్చ జరుగుతోంది. రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు, ప్రజా సంఘాలు సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, ప్రాతినిధ్యం, వెనుకబడిన వర్గాల అభివృద్ధి వంటి అంశాలను ప్రస్తావిస్తున్నాయి.

అయితే సామాజిక న్యాయం కేవలం ఎన్నికల నినాదంగా మిగిలిపోకూడదు.
సామాజిక న్యాయం అంటే ప్రతి కులానికి సమాన గౌరవం.
సామాజిక న్యాయం అంటే అవకాశాల్లో సమానత్వం.
సామాజిక న్యాయం అంటే అధికారంలో తగిన ప్రాతినిధ్యం.
సామాజిక న్యాయం అంటే వనరులపై న్యాయమైన వాటా.
సామాజిక న్యాయం అంటే అణగారినవారికి ఆత్మగౌరవంతో జీవించే హక్కు.

ఈ విలువలు విధానాల్లో, పరిపాలనలో, బడ్జెట్ కేటాయింపుల్లో, విద్యాఉద్యోగ అవకాశాల్లో, రాజకీయ ప్రాతినిధ్యంలో ప్రతిబింబించినప్పుడే సామాజిక న్యాయానికి నిజమైన అర్థం వస్తుంది.

**బహుజన సమాజం ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన సమయం**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం నేటి తరానికి ఒక గొప్ప సందేశాన్ని అందిస్తుంది.
నిబద్ధత ఉంటే సాధించలేనిది లేదు.
పట్టుదల ఉంటే మార్పు సాధ్యమే.
ఐక్యత ఉంటే చరిత్రను మార్చగలం.
ఆత్మగౌరవం ఉంటే అన్యాయాన్ని ప్రశ్నించగలం.

పాపన్నలో ఉన్న నిబద్ధత, పట్టుదల, పోరాట స్ఫూర్తి, ఆత్మగౌరవం, అధికార భాగస్వామ్య ఆకాంక్షలను నేటి తరం అర్థం చేసుకోవాలి.
ఇది ఎవరినీ వ్యతిరేకించడానికి పిలుపు కాదు.
ఇది ఎవరిపైనా ద్వేషాన్ని పెంచడానికి పిలుపు కాదు.
ఇది ప్రజాస్వామ్య పద్ధతుల్లో సమాన హక్కులు, సమాన అవకాశాలు, సమాన ప్రాతినిధ్యం సాధించేందుకు చైతన్యమయ్యే పిలుపు.

"మనం చేయకపోతే ఎవరు చేస్తారు?
ఇప్పుడు కాకపోతే ఎప్పుడు చేస్తాం?"

ఈ ప్రశ్నను ప్రతి బహుజన కుటుంబం, ప్రతి యువకుడు, ప్రతి విద్యార్థి, ప్రతి సామాజిక కార్యకర్త, ప్రతి ప్రజా ప్రతినిధి ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది.

**రాజ్యాధికారం అంటే బాధ్యత**

నేటి ప్రజాస్వామ్యంలో "రాజ్యాధికారం" అంటే కేవలం అధికార కుర్చీని పొందడం కాదు.

ప్రజల సమస్యలను అర్థం చేసుకోవడం, ప్రజల కోసం విధానాలు రూపొందించడం, పరిపాలనలో భాగస్వామ్యం కావడం, విద్య, ఉద్యోగం, వ్యాపారం, ఆర్థిక మరియు రాజకీయ రంగాల్లో సమాన అవకాశాలను సాధించడం ఇవన్నీ ప్రజాస్వామ్య రాజ్యాధికారంలో భాగమే.

అందువల్ల బహుజన సమాజం విద్యలో, ఉద్యోగాల్లో, వ్యాపారంలో, రాజకీయాల్లో, పరిపాలనలో, ఆర్థిక రంగంలో తన భాగస్వామ్యాన్ని పెంచుకోవాలి.

రాబోయే తరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నేటి తరం నిర్ణయాత్మకంగా ముందుకు సాగాలి. రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ, ప్రజాస్వామ్య మార్గంలో చైతన్యంతో, సంఘటితంగా తమ హక్కులను సాధించుకోవాలి.

**పాలకులకు ఒక విజ్ఞప్తి**

సామాజిక న్యాయం గురించి మాట్లాడే ప్రతి రాజకీయ పార్టీ, ప్రతి ప్రజా ప్రతినిధి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను ఒకసారి అధ్యయనం చేయాలి.

ప్రజలకు ఇచ్చే హామీల్లో మాత్రమే కాకుండా, విధానాల్లో, బడ్జెట్ కేటాయింపుల్లో, విద్యా అవకాశాల్లో, ఉద్యోగాల్లో, రాజకీయ ప్రాతినిధ్యంలో, సంక్షేమ పథకాల అమలులో సామాజిక న్యాయం ప్రతిబింబించాలి.

ప్రధానమంత్రి అయినా, ముఖ్యమంత్రి అయినా, మంత్రి అయినా, ఎంపీ అయినా, ఎమ్మెల్యే అయినా, ఎమ్మెల్సీ అయినా పదవి ఎంత ఉన్నతమైనదైనా ప్రజల పట్ల బాధ్యత అంతకంటే ఉన్నతమైనది.

చరిత్ర ప్రతి పాలనను, ప్రతి నిర్ణయాన్ని, ప్రతి సామాజిక విధానాన్ని తనదైన రీతిలో అంచనా వేస్తుంది. అందువల్ల సామాజిక న్యాయం విషయంలో చిత్తశుద్ధి, పారదర్శకత, సమానత్వం, రాజ్యాంగబద్ధత అత్యవసరం.

**పాపన్న మార్గం నేటి తరానికి మార్గదర్శకం**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ను స్మరించుకోవడం అంటే కేవలం జయంతి వేడుకలు నిర్వహించడం కాదు.
ఆయన ఆశయాలను అర్థం చేసుకోవాలి.
ఆయన ఆత్మగౌరవాన్ని ఆచరణలో పెట్టాలి.
ఆయన ఐక్యతా స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలి.
సమాజంలోని అన్ని వర్గాలకు సమాన గౌరవం కల్పించాలి.
ప్రజాస్వామ్య పద్ధతుల్లో సామాజిక న్యాయం కోసం కృషి చేయాలి.
సమాజంలో ఉన్న ప్రతి కులానికి సమన్యాయం దక్కాలి.
ప్రతి వర్గానికి సమాన గౌరవం దక్కాలి.
ప్రతి అర్హుడికి సమాన అవకాశం దక్కాలి.



ప్రజాస్వామ్యంలో ప్రతి వర్గానికి తగిన ప్రాతినిధ్యం దక్కాలి.
ఇదే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ను స్మరించుకోవడానికి సరైన మార్గం.

**ఊరు వాడా పాపన్న జయంతి**

ఆగస్టు 18న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో, ప్రతి వాడలో ఘనంగా నిర్వహించాలి. ఆయన చరిత్రను యువతకు పరిచయం చేయాలి. విద్యార్థులకు ఆయన పోరాట స్ఫూర్తిని తెలియజేయాలి. సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం, ప్రజాస్వామ్యం వంటి విలువలపై చర్చలు నిర్వహించాలి.

గౌడ్స్ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ, సమాజ హితం కోసం మనమందరం పునరంకితం కావాలి.

ట్యాంక్బండ్పై ఆవిష్కృతం కానున్న ఈ చారిత్రక ఘట్టం కేవలం ఒక విగ్రహం లేదా ఒక స్మారక చిహ్నానికి సంబంధించిన కార్యక్రమంగా కాకుండా, సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం, ప్రజాస్వామ్య భాగస్వామ్యానికి కొత్త చైతన్యానికి ప్రతీకగా నిలవాలి.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చూపిన స్ఫూర్తి బాటలో నడుద్దాం.
- అందరినీ నడిపిద్దాం!
- సమాజాన్ని సమానత్వం వైపు తీసుకెళ్దాం!
- సామాజిక న్యాయాన్ని సాధిద్దాం!
- రాబోయే తరాల భవిష్యత్తు కోసం పునరంకితం అవుదాం!
- ఆయనను స్మరించుకుందాం!
- ఆయన ఆశయాలను ఆచరిద్దాం!
- ఆయన చూపిన ఆత్మగౌరవ బాటలో ముందుకు సాగుదాం!
- జై సర్దార్ సర్వాయి పాపన్న
- శ్రీ కౌండిన్య గౌడ్స్ అసోసియేషన్ హన్మకొండ 30. డివిజన్ అధ్యక్షులు దేశిని సిద్దార్థ గౌడ్ మరియు అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగ నిర్వహించడం జరిగింది మోడెం ఉమేష్ గౌడ్ కోడెం సత్యనారాయణ గౌడ్ తడుక సతీష్ గౌడ్ బండపల్లి విజయ్ గౌడ్ పొగాకుల నాగేశ్వర్ గౌడ్ బండి మల్లేశం గౌడ్ చెన్నం రవీందర్ రెడ్డి విష్ణు వర్ధన్ రెడ్డి కుందారపు అరుణ గారు తదితరులు పాల్గొన్నారు

RNI No Tel / 2012 /4241
# హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
19 బుధవారం ఆగస్టు 2026

## సర్వాయి పాపన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలి: కెఎల్ఆర్

### మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి



( హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ కాలేజ్ ఆగస్టు 18:)

తెలంగాణ గడ్డపై సామాజిక సమానత్వం, ఆత్మగౌరవం, ప్రజల హక్కుల కోసం పోరాడిన వీరుడు సర్వాయి పాపన్న గౌడ్ అని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ( కే ఎల్ ఆర్ ) అన్నారు సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించిన కెఎల్ఆర్ , పేదలు, బడుగు బలహీన వర్గాల కోసం పాపన్న చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అణగారిన వర్గాలకు అండగా నిలిచి, సమాజంలో సమానత్వం కోసం ఆయన సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు.ప్రజల కోసం పనిచేయడం, బలహీన వర్గాలకు అండగా నిలవడం, సామాజిక న్యాయం కోసం కృషి చేయడం వంటి విలువలను సర్వాయి పాపన్న జీవితం మనకు నేర్పుతుందని కెఎల్ఆర్ తెలిపారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు, గౌరవం, అభివృద్ధి అందేలా కృషి చేయడమే సర్వాయి పాపన్నకు నిజమైన నివాళి అని కెఎల్ఆర్ పేర్కొన్నారు."సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తి తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఆయన ఆశయాలను భావితరాలకు అందించడం మనందరి బాధ్యత" అని కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.

## హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశం

### - ప్రజల గొంతుకే సర్పంచుల గళం& గ్రామాల అభివృద్ధికే వారి పోరాటం !





హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న బహుజన యుద్ధనౌక డాక్టర్ ఏపూరి సోమన్న గారు మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధికి సర్పంచులే పెద్ద దిక్కుగా నిలుస్తున్నారని, ప్రభుత్వం సర్పంచులకు తగినన్ని నిధులు విడుదల చేసి పూర్తి సహకారం అందించాలని కోరారు.

ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ "మీకు తుంగతుర్తిలో అవకాశం వస్తే మా మద్దతు, మా సహకారం ఎప్పుడూ ఉంటుంది. మీ వెంట నిలబడి అండగా ఉంటాం" అని డాక్టర్ ఏపూరి సోమన్న గారికి తెలిపారు. ఈ సమావేశంలో సర్పంచుల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సౌదని బుమ్మన్న యాదవ్, రాష్ట్ర సర్పంచుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జక్క రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సర్పంచులు పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేశారు.

ప్రజల గొంతుకే సర్పంచుల గళం

సర్పంచుల సహకారమే ప్రజా ఉద్యమానికి బలం!

## విశ్వజన కళామండలి సర్వతంవశీ మరియు మాస్టార్జీ జన్మదిన వజ్రోత్సవ వేడుకలు

### --- రవీంద్ర భారతి హైదరాబాద్

హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర భారత దేశంలో వర్ణ, వర్గ, కుల వివక్షత లేని సమాజ నిర్మాణం కోసం, తాడితపీడిత ఏరాం పరిరక్షణ కోసం, సామాజిక సమతుల్యత కోసం, బహున మాతాపితామహులు, మానవ హక్కులను మరియు ఫలితాలను మన దేశంలో గల సకల జనాలకు అందించడంకోసం c మహనీయులు చేసింది. అంబేదుగా" అంబరాని ఉన్నీటి చుక్కలు కురువంలో అనే పాటను రాసి, స్వయంగా తానీ "అందుకో చండాలు, సీతా సంస్థ వారు 1000 నుంచి కోలాటం కళాకారులతో 16 గంటలపాటు పాడుతూ కోలాటం ఆడి గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులోకి ఎక్కాడు. ఇలా ఒక సాహిత్య వేత్తగా సంగీత దర్శకులుగా, ప్రజా సినిగేయరచయితగా పేరు పొందిన వ్యక్తి మాస్టార్జీ.. నాటకరచయితగా, కటుడిగా, కృషిని ఈ దేశ ప్రజలకు తెలియజేయడం కోసం ఆయన నాడు కొత్తగా సృష్టించిన అకథ తెలుగు నాటకి కాక భారతదేశంలోని అనేక రాష్ట్రాలతోపాటు దక్షిణాఫ్రికా వర్జన్ లోను, ఆస్ట్రేలియా సిడ్నీలోనూ, నేపాల్ బుంకాని వీటం వద్ద ఈ కళారూపంతోటే అనేక ప్రదర్శనలు యిచ్చిలి వ్యక్తి మాస్టార్ట్. అదేవిధంగా ఈ దేశం మూలవాసులు మాత్రమే వాయించే ఆదివారమైన రవ్వ గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేయడం కోసం 2010 వంకలో 100 గొంతులు, 1000-దప్పులు" అనే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రపంచ ప్రజల దృష్టిని ఆకర్శించిన వ్యక్తిగా పనిచేస్తూ రేపు 7-09-20266756 ఏట అడుగుపడుతున్న ఆయన కృషినిమరోమారు ప్రపంచానికి తెలియజేయాలనే సత్ సంకల్పంతో రవీంద్రభారతిలో విశ్వజన కళామండలి 50వ ఆవిర్ధాదినోత్సవం మరియు అందుకో దండాలు బాబా అంబేద్కరా అనే పాటను రాసిపాడి 50 పళ్ళు అవుతున్న సందర్భంగా ఆయన్ని ఎంతోకాలంగా ఎరిగి వున్న మేమందరం కలిసి పండగలా జరపడం కోసం ఉత్సవ కమిటీగా ఏర్పడ్డాం. ఈ కమిటీ పక్షాన జరుపడున్న స్వర్ణ, వర్ణోత్సవాల కార్యక్రమాన్ని తేది: 07-09-2026 ॥ 10.00 నుండి సాయంత్రం 5.00 గం॥ వరకు హైదరాబాద్ రవీంద్ర భారతిలో పండగలా జరుపుచున్నాము. ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ లు మరియు ఐ.ఏ.ఎస్ ఐ.ఏ.ఎస్ వంటి ప్రముఖులతోపాటు మస్టార్టీగారిని ఆయవపాటలను అభిమానించే అన్ని రాష్ట్రాల




శ్రేయోభిలాషులు మరియు స్థానిక కవులు /కళాకారులు/మేధావులు/గాయకులను కూడా ఆహ్వానించాం. కాబట్టి ఇట్టి చారిత్రక మహత్కార్యానికి మీరందరు విచ్చేసి మీమీ స్థాయిలో ఆర్థిక, హార్దిక సహాయ సహకారాలు అందించి, ఈ పండుగను విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో జె.వి.రాజు చైర్మన్ స్వర్ణోత్సవ తలకొప్పుల రాజు విశ్వజన కళామండలి సలహాదారు దాసరి యాదగిరి సలహా దారుడు అమృత్ కుమార్ (జాతీయ ఉపాధ్యాయుడు జంగయ్య కేంద్ర కోశాధికారి విరాహతల్లి జర్నల్‌సిట్ వర్కింగ్ ఆసంట్ ప్రహదానకార్యదర్శి మాస్టర్‌పి. నరసింహ రాజ్ ముప్పారం ప్రకాష్ ఎడెల్లి సత్యనారాయణ ఎం.బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలలోమల్రెడ్డి రంగారెడ్డి పర్యటన



హైదరాబాద్ ఎస్టేట్ యాచారం ప్రతినిధి రామాచారి ఆగస్టు 18

రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలో ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలలో ఏడు కోట్ల రూపాయలు విడుదల చేశారు మంతన్ గౌరెల్లి నల్లవెల్లి తమ్మలోని గూడ గ్రామంలో అండర్ డ్రైనేజీ సిసి రోడ్లు గ్రామపంచాయతీ భవనం కార్యక్రమంలో శంకుస్థాపన చేయడం జరిగింది చివరగా చౌదర్పల్లి గ్రామం సిసి రోడ్లు అండర్ డ్రైనేజ్ శంకుస్థాపన కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ గతంలో అండర్ డ్రైనేజీ కోసం ఏడు కోట్ల నిధులను విడుదల చేశామని ఇప్పుడు 5 కోట్లు నిధులను విడుదల చేశారు ఇందిరమ్మ ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి ఇంద్రమ్మ ఇల్లు ఇస్తామని సభ పూర్వకంగా తెలియజేయడం జరిగింది

## టిస్ స్నాతకోత్సవం..

### ముఖ్య అతిథిగా సీజేఐకి బదులు మరొకరు!



ప్రతిష్ఠాత్మక టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిస్) తమ 86వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిని మార్చింది. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ స్థానంలో టాటా మెమోరియల్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ సి.ఎస్. ప్రమేశ్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు సంస్థ ప్రకటించింది. గతంలో వాయిదా పడిన ఈ కార్యక్రమాన్ని ఆగస్టు 22న ముంబైలోని డియోనార్ క్యాంపస్‌లో నిర్వహించనున్నారు.వాస్తవానికి ఈ స్నాతకోత్సవం ఆగస్టు 2న జరగాల్సి ఉండగా, అనివార్య కారణాల వల్ల కార్యక్రమానికి రెండు రోజుల ముందు దీనిని వాయిదా వేశారు. అయితే, ప్రధాన న్యాయమూర్తి పర్యటన సందర్భంగా విద్యార్థుల నుంచి నిరసనలు వ్యక్తమవుతాయనే ఆందోళనతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఆకస్మిక వాయిదాతో ప్రయాణ, వసతి ఏర్పాట్లు చేసుకున్న విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వారికి జరిగిన ఆర్థిక నష్టాన్ని భర్తీ చేస్తామని సంస్థ హామీ ఇచ్చింది. గతంలో జస్టిస్ సూర్యకాంత్ చేసిన కొన్ని వ్యాఖ్యలపై విద్యార్థుల్లో అసంతృప్తి నెలకొన్నట్లు తెలుస్తోంది. నిరుద్యోగ యువతను ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలు, విద్యార్థుల నిరసనలపై పోలీసు చర్యలను సమర్థించడం వంటి అంశాలు వివాదానికి దారితీశాయి. ఇదే తరహాలో హైదరాబాద్‌లోని నల్సార్ లా యూనివర్సిటీ స్నాతకోత్సవానికి ఆయనను ఆహ్వానించడాన్ని కూడా వందలాది మంది విద్యార్థులు వ్యతిరేకించారు. మరోవైపు, నవంబర్ వరకు తన షెడ్యూల్ బిజీగా ఉన్నందున కొత్త తేదీల్లో హాజరు కాలేనని ప్రధాన న్యాయమూర్తి కార్యాలయం టిస్ యాజమాన్యానికి తెలియజేసినట్లు సమాచారం.







